బీఆర్ఎస్ పాలనలోనే పల్లెల అభివృద్ధి

పాలకవీడు : మూసీఒడ్డుసింగారం గ్రామంలో రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి, అక్టోబర్ 7 : తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని గారకుంటతండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలు చేస్తేనే వాటి అభివృద్ధి సాధ్యమని గ్రహించి సీఎం కేసీఆర్ వాటిని ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేశారన్నారు. అదేవిధంగా తండాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడంతో అవి ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్ రెడ్డి, తండా సర్పంచ్ గుగులోతు బాబూనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బాణోతు సైదానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ గుగులోతు హేమ్లానాయక్, నీటి సంఘం మాజీ డైరెక్టర్ వెంకట్రాంనాయక్, షాంపూనాయక్, నరేందర్‌నాయక్, లక్పతి పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

ఇటీవల అనారోగ్యంతో మండల కేంద్రానికి చెందిన యడవెల్లి కోటయ్య మృతిచెందగా బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన అంజన్‌రెడ్డి ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకోగా పరామర్శించారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని లింగగిరి గ్రామంలో ఈద్గా ప్రహరీకి శంకుస్థాపనతో పాటు సర్వారం, లింగగిరి, సీతారాంపురం గ్రామాల్లో నిర్మించిన బ్రిడ్జిలు ప్రారంభించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, మైనార్టీ నాయకులు మున్నీర్, సుబాని, ఇస్మాయిల్, ఖాజా, యూసుఫ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాల పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గరిడేపల్లి మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన 20మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామన్నారు.

పాలకవీడు మండలంలో సుడిగాలి పర్యటన

పాలకవీడు : పాలకవీడు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. రూ.4కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తొలుత జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జాన్‌పహాడ్ దర్గా వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రావిపహాడ్, దేవ్లాతండాలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. గుండ్లపహాడ్ – గుండెబోయిన గూడెం, మూసీఒడ్డుసింగారం – రోళ్లవారిగూడెం రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు మలమంటి దర్గారావు డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, ఎంపీడీఓ వెంకటాచారి, సర్పంచులు కృష్ణారెడ్డి, బోయబోయిన వెంకటరమణ, మాలోతు సుమన్, సైదులు, మలమంటి పద్మ, వీరారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోళ్లవారిగూడెం పంచాయతీ భవనం ప్రారంభం

నేరేడుచర్ల : మండలంలోని రోళ్లవారిగూడెంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, సర్పంచ్ హస్సేన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, ఎంపీడీఓ శంకరయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడిగా సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల, అక్టోబర్ 7 : బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడిగా కొణతం సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం నియామకపత్రం అందించారు. ఇప్పటి వరకు పట్టణాధ్యక్షురాలిగా ఉన్న చల్లా శ్రీలతారెడ్డి తన పదవికి రాజీనామాతో సత్యనారాయణరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సహకరించిన మండల, పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగంగ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ వీరయ్య పాల్గొన్నారు.

'కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం'

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల, అక్టోబర్ 7 : బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పార్టీ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపొందిన నాటి నుండి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రానికి మంచి గుర్తింపు వచ్చిందని అలాంటి నాయకుడిని, బీఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం నూతనంగా పట్టణాధ్యక్షుడిగా నియమితులైన కొణతం సత్యనారాయణరెడ్డిని నాయకులు శాలవాలు, పూలమాలతో సత్కరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ్య, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, పార్టీ పట్టణ ఎలక్షన్ ఇంచార్జీ మన్సూర్ అలీ, కౌన్సిలర్లు సాయి, బాష, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆదిరెడ్డి, కుంకుశ్రీను, రాజేష్, భరత్, కరిముళ్ల తదితరులు ఉన్నారు.

డీసీసీబీ డైరెక్టర్‌గా కరుణాసైదులు

మఠంపల్లి, అక్టోబర్ 7 : మండల కేంద్రానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము కరుణాసైదులు డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నుంచి శనివారం అందుకున్నారు. ఈ సందర్భంగా కరుణాసైదులు మాట్లాడుతూ డీసీసీబీ డైరెక్టర్‌గా తనను నియమించినందుకు ఎమ్మెల్యే సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, భూక్య అశోక్, పిండిప్రోలు రామచంద్రయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

WANTED
★ Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

వర్కర్స్ కావలెను
నల్లగొండలోని మా కార్ డెకర్స్ షోరూంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వర్క్ నేర్పించి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
సంప్ర||7075851073.
NLG-323431

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మర్రిగూడెం : 9182777630 | చండూరు : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరు : 9182777638

బక్కమంతులగూడెంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పార్వతి

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ చీరెలు

● ఎంపీపీ పార్వతీకొండానాయక్

మఠంపల్లి, అక్టోబర్ 7 : మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం బతుకమ్మ చీరెలు అందిస్తున్నదని ఎంపీపీ పార్వతీకొండానాయక్ తెలిపారు. శనివారం ఆమె మండలంలోని బక్కమంతులగూడెం, తుమ్మలతండా, లాలి తండాలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. మండలంలోని కాల్వల్లితండా, అవరేణికుంట తండా, కొత్తదోనబండ తండా, జామ్లా తండాల్లో ఎంపీటీసీ లక్ష్మీభరత్‌నాయక్, సుజాత సక్యనాయక్, విజయ నాగేశ్వర్‌రావు, బాణోతు విజయ, అనితాశ్రీను బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ బేత విజయలక్ష్మీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో సీఎం బ్రేక్ ఫాస్ట్‌ను అదనపు కలెక్టర్ పరిశీలన

హుజూర్‌నగర్, అక్టోబర్ 7 : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రియాంక శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె టిఫిన్ నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించి వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. కచ్చితంగా మెనూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకుబ్ పాషా, హెచ్ఎం ఉదయశ్రీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

సజ్జనార్ నుంచి అవార్డు అందుకుంటున్న కర్ల శ్రీనివాస్

ఉత్తమ కండక్టర్‌గా కర్ల శ్రీనివాస్

● అవార్డు అందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

మఠంపల్లి, అక్టోబర్ 7 : మండలానికి చెందిన కండక్టర్ కర్ల శ్రీనివాస్‌కు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్తమ ఉద్యోగి అవార్డును శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న కర్ల శ్రీనివాస్‌తో పాటు మరో 200మందిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి సన్మానించినట్లు తెలిపారు. శ్రీనివాస్‌కు అవార్డు రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిచ్చయ్య

మఠంపల్లి, అక్టోబర్ 7 : వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం వారు మంచ్యాతండాకు చెందిన పార్టీ బూత్‌లకు కన్వీనర్లు, సభ్యులకు నియామకపత్రాలు అందించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు బక్షానాయక్, భూక్య రాముడు, సక్రియ, సక్య పాల్గొన్నారు.